క్లుప్తంగా

గ్రామీణ ప్రాంతాల్లో అధికారుల క్షేత్ర పర్యటన



సుకన్య సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీవాణి

తల్లాడ: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ అండ్ రీసెర్చ్ న్యూఢిల్లీ ఆర్థిక సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సుకన్య సమృద్ధి యోజన పథకం పనితీరుపై కరీంనగర్ శాతా వాహన విశ్వ విద్యాలయం అధ్యాపకులు, ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీవాణి, అర్థశాస్త్ర అధ్యాపకురాలు, ప్రాజెక్ట్ కో డైరెక్టర్ ప్రొఫెసర్ కె.పద్మావతి ఆదివారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా సుకన్య సమృద్ధి పథకంపై తల్లిదండ్రులు ఆడపిల్లలపై పొదుపు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా ఇరుముళ్లు

కొణిజర్ల: మండలంలోని చిన్నమునగాలలో ఆదివారం నిర్వహించిన ఇరుముళ్ల వేడుకలకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై పూజలు నిర్వహించారు. గత 40 రోజులుగా గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప మాలధారులు పీఠం ఏర్పాటు చేసుకుని అయ్యప్ప దీక్ష చేపట్టి పూజలు చేశారు. అనంతరం ఇరుముడి కట్టుకుని శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారులకు వీడ్కోలు పలికారు. ఆయన వెంట నాయకులు తాతా సుధాకర్, వడ్డె నారాయణరావు తదితరులు ఉన్నారు.

అనుమతులు లేకుండా విరాళాలు సేకరించొద్దు..

కారేపల్లి: దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కారేపల్లి సంతగుడి (శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం) చుట్టూ ప్రహరీ నిర్మాణానికి దాతల నుంచి కొందరు విరాళాలు సేకరిస్తున్నట్లు సమాచారం వచ్చిందని, అలా చేయటం చట్ట విరుద్ధమని ఆలయ మేనేజర్ నల్లమోతు శేషయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో జరిపే నిర్మాణాలకు దాతలు సహకరించాలంటే దేవాదాయ శాఖ అధీకృత అధికారులు జారీ చేసిన రశీదులు పొందాలన్నారు.

మండల రేషన్ డీలర్ల సంఘం ఎన్నిక



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిక్షంబాబు, భాస్కర్‌రెడ్డి

కల్లూరురూరల్: కల్లూరు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా చిన్న కోరుకొండికి చెందిన గుడిద బిక్షంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కల్లూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడిగా సింగిసాల ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జిల్లెల భాస్కర్‌రెడ్డి ఉపాధ్యక్షుడిగా రాయల నాగేశ్వరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరెడ్డి, రజనీకాంత్, డీలర్లు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో క్రిస్మస్ సందర్భంగా ఆదివారం క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ నగదు బహుమతులను స్థానిక కాంగ్రెస్ నాయకులు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, దేవరకొండ శ్రీనివాసరావు, గుడేటి బాబురావు, దేశపోగు రోశయ్య, దేశపోగు కిషోర్, మెట్టు క్రిష్ణ, దేవరకొండ ప్రభాకర్, దేవరకొండ ప్రేమ్ కుమార్, పత్తిపాటి కోటేశ్వరరావు, దేవరకొండ భూషణం పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న చంద్రుపట్ల వాసులు

కల్లూరురూరల్: ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ,డాక్టర్ మట్టా రాగమయి గెలిస్తే భద్రాచలం కాలినడకన భద్రాచలానికి వెళ్తామని మొక్కిన మొక్కుని ఆదివారం కాంగ్రెస్ కార్యకర్తలు తీర్చుకున్నారు. చంద్రుపట్ల నుంచి ఈ నెల 21న బయలుదేరి 120 కిలోమీటర్లు పాదయాత్ర చేసి శ్రీరామచంద్రమూర్తి దేవాలయంలో మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పరిగడుపు వెంకటేశ్వర్లు, ఇనుపనూరి వెంకటేశ్వర్లు,అప్పారావు, నాగమ్మ, వీరభద్రరావు, నరసింహారావు, గోపాల రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యేసు మార్గం అనుసరణీయం

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



వైరా: క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



తల్లాడ: నారాయణపురంలో ఏర్పాటు చేసిన పశువులపాక



బోనకల్: రావినూతలలో కేక్ కట్ చేస్తున్న మల్లు నందిని

వైరా/వైరారూరల్: యేసుక్రీస్తు మార్గం అందరికీ అనుసరణీయమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో.. కాంగ్రెస్ కిసాన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు ఆధ్వర్యంలో, వైరా ఆర్‌సీఎం చర్చి రోడ్డులోని.. నేత్ర ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ కంటి వైద్య సహాయ నిపుణుడు సూతకాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని క్రిస్మస్ కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో.. కారుణ్యసోసైటీ ఆధ్వర్యంలో, లూర్దుమాతా పాఠశాలలో.. సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పశువుల పాకను నిర్మించి బాలయేసును ప్రతిష్టించారు. క్రిస్మస్ తాతా వేషధారణ అలరించింది. చిన్నారులకు బహుమతులు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, బీడీకే రత్నం, గుమ్మా రోశయ్య, వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్, కాంగ్రెస్ నాయకులు వెంకటనర్సిరెడ్డి, దానియేలు, సీతారాములు, శ్రీను, కొండలు, సతీష్, లయన్స్‌క్లబ్ సభ్యులు, కారుణ్య సొసైటీ అధ్యక్షుడు బాలరెడ్డి, చలపతిరెడ్డి, తిరపతమ్మ, రామకృష్ణమ్మ, మొహిబ్ బాషా, సంతోష్, తిమోతి, వీరమోహన్‌రెడ్డి, డి.వెంకట్‌లాల్, కర్నాటి లక్ష్మారెడ్డి, సిస్టర్ జెసీంత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్తుపల్లి/తల్లాడ: క్రైస్తవులు క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి తెలిపారు. సత్తుపల్లిలోని ఆర్‌సీఎం చర్చిలో సండ్ర కేక్‌కట్‌చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లోని చర్చిలకు క్రిస్మస్ కేక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమాలల్లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, మట్టా ప్రసాద్, రఫీ, జెడ్పీటీసీ రామారావు, అనీల్, కృష్ణయ్య, మాధురి మధు,సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి, రామారావు, మల్లిఖార్జున్, నాగిరెడ్డి, లచ్చిరెడ్డి, జోసఫ్, నాగన్న, జనార్ధన్‌రెడ్డి, మురళీకృష్ణ, ధశరధ్ నాయక్, రవి పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించగా.. మల్లు నందిని హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేశారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. జెడ్పీటీసీ సుదీర్‌బాబు, వెంకటేశ్వర్లు, హేమూన్, భద్రూనాయక్ పాల్గొన్నారు.



సత్తుపల్లి: ఆర్‌సీఎం చర్చిలో స్వీట్ ప్యాకెట్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



తల్లాడ: క్రిస్మస్ కేక్‌లను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లిటౌన్: ముస్తాబైన ఆర్‌సీఎం చర్చి

ముస్తాబైన చర్చిలు

క్రిస్మస్ వేడుకలకు సత్తుపల్లి, ఎర్రుపాలెం మండలంలోని పలు చర్చిలు ముస్తాబయ్యాయి. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకునేందుకు చర్చిలను విద్యుత్ దీపాలు, క్రిస్మస్ ట్రీలు, పూలదండలతో శోభాయమానంగా అలంకరించారు. దీంతో క్రిస్మస్ పర్వదిన కళ సంతరించుకుంది. యేసుప్రభువు మేరిమాతలను స్తుతిస్తూ ప్రార్ధనలతో చర్చి ప్రాంగణాలన్నీ హోరెత్తారు.

సత్తుపల్లిటౌన్/ఎర్రుపాలెం



వైరా: విద్యుత్ లైట్లతో అలంకరించిన సీఎస్ఐ చర్చి



సత్తుపల్లిటౌన్: పశువుల పాకను ఏర్పాటు చేసిన దృశ్యం



వైరాలోని ట్రినిటీ హోలీ చర్చి

ఐఎన్‌టీయూసీని గెలిపించండి



ఐఎన్‌టీయూసీలో చేరిన సింగరేణి కార్మికులతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

సత్తుపల్లిరూరల్: సింగరేణి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఆదివారం వివిధ సంఘాల నాయకులకు ఐఎన్‌టీయూసీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటామన్నారు. అనంతరం పీఓ వెంకటాచారిని కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు. ఆఫ్‌లోడింగ్ కార్మికుల జీతభత్యాలను జాప్యం చేయకుండా వెంటనే చెల్లించాలన్నారు. సింగరేణి కార్మికులకు అండగా ఉంటానన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, ఐఎన్‌టీయూసీ నాయకులు రావి నాగేశ్వరరావు, నరుకుళ్ల అప్పారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, ఫిట్ కార్యదర్శి రామారావు, జనరల్ సెక్రటరీ త్యాగరాజు, చెన్నకేశవరావు, ఆల్‌బర్ట్ పాల్గొన్నారు.

వనభోజనాలకు హాజరైన ఎమ్మెల్యే..

పెనుబల్లి/కల్లూరురూరల్: మండలంలోని నీలాద్రి అటవీ ప్రాంతంలో సత్తుపల్లి వెంగళరావునగర్‌కు చెందిన కౌన్సిలర్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో వన భోజనాలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా రాగమయి ఎన్నికైన సందర్భంగా ఈ వన భోజనాలు ఏర్పాటు చేయగా.. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై అభిమానం చూపుతున్న వారిని అభినందించారు. ప్రతి ఒక్కరికీ నిత్యం అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలపై పరిష్కారానికి పనిచేస్తామన్నారు. అదే విధంగా కల్లూరులో ఏర్పాటు చేసిన కేక్ హౌస్‌ను ఆదివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చందర్‌రావు, ప్రభాకర్ చౌదరి, ఎస్‌కె.ఉస్మాన్ ఎస్‌కె. తురాబ్‌అలీ, మోహన్‌నాయక్, ఏరుగట్ల మాజీ సర్పంచ్ ఎస్‌కె కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

చింతకాని: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని చింతకాని, నర్సింహాపురం గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ప్రతి ఒక్కరికీ చేరుకోవాలన్నదే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలు పథకాలను సంబంధించి అర్హులను గుర్తించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు బండి సుభద్ర, దొడ్డా ప్రవీణ, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, ఐకేపీ సీసీలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

వైరా: దేశానికి రైతే వెన్నెముక అని, అటువంటి రైతును గౌరవించుకోవడం బాధ్యతగా భావించాలని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావు అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని.. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో పలువురు రైతులను సత్కరించారు. రైతు లేనిదే రాజ్యం లేదని కొనియాడారు. ఆహార భద్రతకు రైతులు చేస్తున్న అమూల్యమైన సహకారాన్ని గుర్తిస్తూ ప్రతీ ఏటా జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, గజ్జెల కృష్ణమూర్తి, నూకల వాసు, కె.సుబ్బారావు, రాంబాబు, సురేష్, పిచ్చిరెడ్డి, చక్రవర్తి ఆదర్శ రైతులు కృష్ణారావు, రాణాప్రతాప్, శ్రీను, వెంకట్, శ్యాంసుందర్, భిచ్చాలు, సక్రియ, అమర్‌సింగ్ శేషిరెడ్డి, నరసింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రైతులను సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

సామూహిక హనుమత్ వ్రతాలు



వ్రతంలో పాల్గొన్న మహిళలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీగీతాజ్ఞాన మందిరంలో ఆదివారం ధనుర్మాసం సందర్భంగా సామూహిక హనుమత్ వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కలశపూజ, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గుడివాడ వెంకటేశ్వరరావు, వెంకటనర్సయ్య, కొనకళ్ల శంకర్‌రావు, ఏపూరి పురుషోత్తం పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి, కల్యాణి దంపతులు

మధిర: మధిర పట్టణంలోని మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల సేవాసదనంలో దివ్యాంగులకు ఆదివారం ఎన్‌ఆర్‌ఐ బోనం రామిరెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె అమరారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామిరెడ్డి బంధువులు కటికల శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణి దంపతులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురాలు స్వర్ణలత మాట్లాడుతూ దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించిన అమరారెడ్డి నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కటికల కృష్ణారెడ్డి, నరెడ్ల రామ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



బాలస్వామి కుటుంబానికి నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

తల్లాడ: తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1995–96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుల కుటుంబాలకు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. తోటి విద్యార్థులైన గుడిపల్లి బాలస్వామి, అంకోలు రామారావు, బొడ్డు రామక్రిష్ణ, కృష్ణకుమారి కుటుంబాలకు రూ.15 వేలు చొప్పున నాలుగు కుటుంబాలకు రూ.60 వేలు ఆర్థిక సాయం అందజేశారు. తమతో పాటు చదువుకొని ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ఎంతోకొంత తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో వారి ఇళ్లకు వెళ్లి నగదు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.

వృద్ధులకు అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం వైరాకు దొడ్డా పుల్లయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారుడు సుధాకర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ బాధ్యులు పెనుగొండ ఉపేంద్రరావు, విజయ, లక్ష్మీనరసింహారావు, రిషివర్ష తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



శ్రీరాముల ఉపేంద్ర



చిలువేరు జయశ్రీ



కొణిజర్ల: పతకాలు సాధించిన విద్యార్థులతో పీఈటీ హరీష్

మధిర/కొణిజర్ల: జిల్లాస్థాయి అథ్లెటిక్స్ మీట్ పోటీల్లో మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అమ్మపాలెంలోని తెలంగాణ ముస్లిం మైనార్టీ విద్యార్థులు రాణించారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో సత్తుపల్లిలోని మాటూరు పాఠశాలకు చెందిన శ్రీరాముల ఉపేంద్ర జావెలిన్‌త్రో విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ట్రయతలాన్ బి విభాగంలో చిలువేరు జయశ్రీ తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. గత ఏడాది చక్కని ప్రతిభతో ఎంపికైన ఉపేంద్ర క్రీడల్లో కూడా రాణించి జిల్లాస్థాయిలో రెండోస్థానం సాధించాడు. అదే విధంగా కొణిజర్ల అమ్మపాలెంలోని తెలంగాణ ముస్లిం మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన షేక్.ముబీన్ షాట్ పుట్, జావెలిన్ త్రో విభాగాల్లో ప్రథమ స్థానాన్ని సాధించాడు. సయ్యద్ అర్షద్, సయ్యద్ అశ్రఫలు ట్రయతలాన్ విభాగంలో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్ ఆర్.సైదులు, ఆర్‌ఎల్‌సీ ఎంజె అరుణ, విజిలెన్స్ అధికారులు సీతారాములు, జమీల్‌పాషా, పీఈటీలు హరీష్, రమాదేవి, సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఎస్‌ఎంసీ చైర్మన్ రామకృష్ణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

వైద్య విద్యలో సీటు సాధించిన కొణిజర్ల వాసి



డాక్టర్ సాయికృష్ణ

కొణిజర్ల: మండలకేంద్రం కొణిజర్లకు చెందిన యువకుడు డాక్టర్ కొణతం సాయికృష్ణ ప్రఖ్యాత రాజస్థాన్ నిమ్స్‌లో ఎంసీహెచ్ యూరాలజీ విభాగంలో సూపర్ స్పెషాలటీ విభాగంలో సీటు సాధించాడు. వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన సాయికృష్ణ, బెంగళూరులోని శ్రీదేవీ మెడికల్ సైన్స్ కళాశాల నుంచి ఎంఎస్ జనరల్ సర్జన్ పూర్తి చేసి.. ప్రస్తుతం యూరాలజీ సూపర్ స్పెషాలిటీలో సీటు సాధించాడు. దేశవ్యాప్తంగా అతి కొద్ది మందికి మాత్రమే సాధ్యమయ్యే ఈ సీటును సాయికృష్ణ సాధించడం పట్ల తండ్రి కొణతం శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణను స్థానిక సర్పంచ్ సూరంపల్లి రామారావు, సమత సూపర్ జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ కొణతం ఉమాశంకర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ స్వర్ణ వాసు అభినందించారు.

లచ్చగూడెంలో ఉచిత కంటి వైద్యశిబిరం



లచ్చగూడెం గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు రమేష్

చింతకాని: మండలంలోని లచ్చగూడెం గ్రామంలో ఖమ్మం నగరంలోని శరత్ మ్యాక్స్‌విజన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు రమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. కంటి జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యశిబిరంలో సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురిజాల ఝాన్సీ, వైఎస్ ఎంపీపీ హనుమంతురావు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటా..

కల్లూరురూరల్: కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకుంటామని అమ్మ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని తెలిపారు. ఆదివారం సత్తుపల్లి వెళుతూ.. మార్గమధ్యలో కల్లూరు కాంగ్రెస్ కార్యకర్తలను కలిసి ముచ్చటించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చినందున అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. అనంతరం ఆమెను కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కాంతారావు, నాగేశ్వరరావు, ఎండీ అయుబ్, శ్రీనివాసరావు, వీరబాబు, ఎస్‌కే తురాబ్‌అలీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పార్థసారథిరెడ్డి జన్మదిన వేడుకలు



సత్తుపల్లిలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు

సత్తుపల్లి/తల్లాడ/కల్లూరురూరల్/పెనుబల్లి: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంప్ కార్యాలయంలో, తల్లాడ మండలంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, కల్లూరులోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో, పెనుబల్లిలోని వీయంబంజర్ రింగ్ సెంటర్‌లో ఎంపీ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు.. యాచకులకు దుప్పట్లు పంపిణీ, ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, నాయకులు ఎస్‌కే.రఫీ, అంకమరాజు, నరుకుళ్ల శ్రీను, కృష్ణారావు, ఆనందరావు, అనీల్, మధు, నాగు, నర్సింహారావు, సూరిబాబు, ఛాంద్‌పాషా, పవన్, వెంకటేశ్వరరావు, రాజ్‌కుమార్, శ్రీను, వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్ లాల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఈసూబ్, కోటారెడ్డి, జీవీఆర్, శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, డాక్టర్ లక్కినేని రఘు, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇస్మాయిల్, వెంకటేశ్వరావు, రామకృష్ణ, కృష్ణ, బాలు, కిరణ్, అంజి, కె.వెంకటేశ్వర్లు, కమ్లీ, నరసింహారావు, కిషోర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వెంకట్రావు, జెడ్పీటీసీ మోహన్‌రావు, సురేష్, భుక్యా ప్రసాద్, పెనుబల్లి సర్పంచ్‌లు తావునాయక్, అశోక్ కుమార్, భద్రారెడ్డి, గిరిజాపతిరావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎన్. జయరాజు - 96528 68642